జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం

మంగళవారం | 8 | జులై | 2025 ◆ పేజీలు : 5



## వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక వనమహోత్సవం కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ చేనేత శాఖ మంత్రి మంత్రి నాగేశ్వర రావు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు జిల్లా అధికారి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో


మిగతా 2 లో...

చట్టానికి,న్యాయానికి,ధర్మానికి ప్రతిరూపం మూడు సింహాలు అయితే కనిపించని నాలుగో సింహమేరా పోలీస్ అనే సినిమా డైలాగ్ అందరికీ గుర్తుండే ఉంటుంది. కానీ దీనికి విరుద్ధంగా నడుచుకుంటున్నారు నేటి పోలీసులు (అందరూ కాదు కొందరు). పోలీసులు అంటే కొంత మందికి భయం, మరికొంత మందికి గౌరవం ఉంటుంది. ఖాకీ డ్రెస్సుకు ఉన్న వాల్యూ అదీ.కానీ దీన్ని కొంతమంది మిస్ యూస్ చేస్తారు కూడా. స్టేషన్ లో ఎస్ఐఆర్ నమోదు, స్టేషన్ బెయిలు,ఎన్ఓసీలు,ఏదైనా పర్మిషన్ లు ఇలా పోలీస్ స్టేషన్ లకు వెళ్లే ప్రతి ఫిర్యాదుతో ఆ స్టేషన్ రైటర్ కు సంబంధం ఉంటుంది.ప్రతి అవసరానికి రైటరే ముఖ్య పాత్ర పోషిస్తూ ఉంటాడు కాబట్టి అతను పని చేసే స్టేషన్లో ఏళ్ల తరబడి పాతుకొని పోయి ఉండటంతో, ఏ కేసులలో ఎంత వెనకేసుకోవచ్చు అనే లెక్కలు సారుకి బాగా తెలుసు...జిల్లా వ్యాప్తంగా ఒకే దగ్గర ఏళ్ల తరబడి పాతుకుపోయిన స్టేషన్ రైటర్ల పై ప్రజాజ్యోతిలో ప్రత్యేక కథనం...

◆ బోనకల్, ప్రజాజ్యోతి

# నేను... పక్కా లోకల్

2 లో..



- ఎస్‌హెచ్ఓలకు అంతా తామై వ్యవహరిస్తున్న అసిస్టెంట్ రైటర్లు
- ఏళ్ల తరబడి ఒకే స్టేషన్లో తిష్ట
- పైరవీలతో అదే స్టేషన్ లో హోమ్ గార్డ్ గా విధులు
- ఇదే అదునుగా వసూళ్ల పర్వం
- గతంలో పని చేసిన అధికారులు సైతం కితాబు
- అందరూ బదిలీ అయినా ఆయన మాత్రం అక్కడే
- హోమ్ గార్డ్ యూనిట్ ఆఫీసర్లు అండ దండలు ఉన్నాయని ప్రగల్భాలు
- జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్న మండల ప్రజలు

## 15 ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలి
- ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వారం రోజులలో పూర్తి చేయాలి
- మధిర పట్టణంలో జి+2 విధానంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రణాళిక
- ఇందిరమ్మ ఇండ్లు, విద్యా శాఖ, తదితర అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చి దిద్దాలని,దీనికి అవసరమైన పటిష్ట ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్

మిగతా 2 లో...




## ప్రజలకు ఇచ్చిన మాట

# నిలబెట్టుకున్నాం..

- సకాలంలో ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి.
- వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్.



**కారేపల్లి,జూన్ 07,ప్రజాజ్యోతి:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, దశలవారీగా

మిగతా 2 లో...

## వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ, బీసీ వెల్ఫేర్ గురుకుల హాస్టల్స్ సందర్శన వసతులపై సమీక్ష

- మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య సోమవారం పలు గురుకులాలను ప్రత్యక్షంగా సందర్శించారు. ఈ సందర్శనలో హాస్టల్ లో ఉన్న వసతులను సమగ్రంగా పరిశీలించడమే కాకుండా, అక్కడి విద్యార్థుల అవసరాలు, తగిన సౌకర్యాల లభ్యత వంటి అంశాలపై సవివరంగా సమీక్ష నిర్వహించారు. కమిషనర్ విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనేది అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా హాస్టల్ లో టాయిలెట్లు, బాత్రూంల స్థితిగతులు, పడుకోడానికి బెడ్స్ అందుబాటులో ఉన్నాయా లేదా అనే విషయాలను తనిఖీ చేశారు. కొన్ని హాస్టల్స్ లో బాత్రూంలు సరిపడా లేవని గుర్తించడంతో, అక్కడ అదనంగా నిర్మించడానికి స్థలం ఉన్నదో లేదో స్వయంగా పరిశీలించారు.కమీషనర్ అధికారులకు

మిగతా 2 లో...

## ఘనంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**ముదిగొండ జులై 7 ప్రజా జ్యోతి:**ముదిగొండ మండలంలోని గంధసిరి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం తో పా టు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా గ్రామ అధ్య క్షుడు దుబ్బాకుల కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వర్గీక రణ సాధించిన నేతకు ధన్యవాదాలు తెలిపి దిమ్మ నిర్మించి జెండా ఆవిష్కరిం చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్ ఉపాధ్యక్షులు జల్లి పుష్పరాజ్ గంధసరి గ్రామం ఉపాధ్య క్షులు మర్రి మహేష్ గోపాలకృష్ణ ప్రధాన కార్యదర్శి జాలాది నాగరాజు జల్లి వినోద్ ప్రసార కార్యదర్శి జల్లి ఉపేందర్ పంది జయరాజు కోశాధికారి జల్లి రోశయ్య జాలది నాగేశ్వరరావు కమిటీ సభ్యులు చంద్రశేఖర్ మారపొంగు శివప్రసాద్ జల్లి వెంకటరావు దుబ్బాకుల శ్రీను జల్లి వెంకట్రావు గోవిందరావు సాగర్ ఇశ్రాయేలు కృప రక్షణ యువకులు ప్రజలు పాల్గొని విజయవంతం చేసారు.

## ఘనంగా మొహరం పీర్ల పండుగ వేడుకలు



**నేలకొండపల్లి, జులై 7 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని కోరట్ల గూడెం గ్రామంలో పీర్ల పండుగ ఘనంగా నిర్వహించారు.గ్రామంలో హిందూ ము స్లిం మహిళలని భేదం లేకుండా అందరూ కలిసి మెరిసి అందరూ మహిళలు మొహరం పీర్ల లకు డట్టీలు ఊదు బెల్లం తమ తమ మొక్కలను చెల్లించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు పలు గ్రామాల్లో పండుగ వేడుకలు ఘనంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు కుల మతాలకతీతం గా మహిళలు హిందువులు ముస్లింలు కలిసి మొహరం పీర్ల పండుగ వేడుక లు జరుపుకున్నారు.ధర్మం కోసం ప్రాణాలను త్యాగం చెసినా ఇస్లాం ధర్మం ప్రవక్త ముహమ్మద్ మనుమడు హజరత్ హు స్సేన్ స్మరించుకుంటు ముహ రం వేడుక చివరి రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగుల్ మీరా, షేక్ మహమ్మద్, షేక్ హబీబ్, షేక్ యాకూబ్, షేక్ జాగీర్, షేక్ సైదా, షేక్ ఇస్లాం, షేక్ లాల్ పాషా, షేక్ నజీర్, షేక్ సోందుమియా, షేక్ చిన్న లాల్ పాషా, షేక్ బోదల్సాహెబ్, షేక్ అక్బర్, షేక్ నాగుల్ పాషా, సైదులు, గురునాధం, షేక్ రహీం పాషా పీర్ల కర్బలా పాల్గొన్నారు.

## గురుకుల హాస్టల్స్ సందర్శన వసతులపై సమీక్ష

(మొదటి పేజీ తరువాయి...)

హాస్టల్ లో తక్షణం అవసరమైన సామగ్రి , బెడ్స్, ,తాగునీరు,విద్యుత్ సదుపాయం, వంటి సౌకర్యాలపై పూర్తిస్థాయి నివేదిక సిద్ధం చేయమని ఆదేశించారు.అలాగే ఉన్న వసతులు మరింత మెరుగుపడేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్శనలో మున్సిపల్ అధికారులతో పాటు సంబంధిత విభాగాల అధికారులు కూడా పాల్గొన్నారు. విద్యార్థులు చదువుకు ప్రాధాన్యత ఇస్తూ, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా అవసరమైన వసతులు ఉండేలా చూడాలని అన్నారు.

# నేనూ పక్కా లోకల్...

**బోనకల్,జూలై 07, (ప్రజాజ్యోతి):** చ ట్టానికి, న్యాయానికి, ధ ర్మానికి ప్రతిరూపం మూడు సింహాలు అయితే కనిపించని నాలుగో సింహమేరా పోలీస్ అనే సినిమా డైలాగ్ అందరికీ గుర్తుండే ఉంటుంది.కానీ దీనికి విరుద్ధంగా నడుచుకుంటున్నారు నేటి పోలీసులు(అందరూ కాదు కొందరు). పోలీసులు అంటే కొంత మందికి భయం,మరికొంత మందికి గౌరవం ఉంటుంది.ఖాకీ డ్రెస్సుకు ఉన్న వాల్యూ అదీ.కానీ దీన్ని కొంతమంది మిస్ యూస్ చేస్తారు కూడా.స్టేషన్ లో ఎస్ఐఆర్ నమోదు, స్టేషన్ బెయిలు,ఎన్ఓసీలు,ఏదైనా పర్మిషన్ లు ఇలా పోలీస్ స్టేషన్ లకు వెళ్లే ప్రతి ఫిర్యాదుతో ఆ స్టేషన్ రైటర్ కు సంబంధం ఉంటుంది.ప్రతి అవసరానికి రైటరే ముఖ్య పాత్ర పోషిస్తూ ఉంటాడు కాబట్టి అతను పని చేసే స్టేషన్లో ఏళ్ల తరబడి పాతుకొని పోయి ఉండటంతో,ఏ కేసులలో ఎంత వెనకేసుకోవచ్చు అనే లెక్కలు సారుకి బాగా తెలుసు...జిల్లా వ్యాప్తంగా ఒకే దగ్గర ఏళ్ల తరబడి పాతుకుపోయిన స్టేషన్ రైటర్ల పై ప్రజాజ్యోతిలో ప్రత్యేక కథనం...

పోలీస్ స్టేషన్ లకు సంబంధించి కార్య కలాపాలన్ని నమోదు చేసే బాధ్యత రైటర్లది. వీరందరూ హోమ్ గార్డ్ కానిస్టేబుల్,హెడ్ కానిస్టేబుల్ స్థాయి ఉద్యోగులు.ఒక్క మాటలో చెప్పాలంటే స్టేషన్లో పనిచేసే ఉద్యోగుల్లో వీరే కీలకం.అంతటి బాధ్యత కలిగిన రైటర్లు ఇదే అదునుగా చేసుకొని స్టేషన్లో వసూల్ రాజాలుగా మారి పోలీస్ శాఖకు మచ్చ తీసుకొస్తున్నారు. 'అన్నం పెట్టే వాడికన్నా సున్నం పెట్టే వాళ్లే ఎక్కువ'అన్నట్టు మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ రైటర్(హోమ్ గార్డ్) అక్రమ సంపాదనకు మరిగి వసూళ్లకు పాల్పడుతున్నట్లు మండల ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. సంవత్స రాల తరబడి సొంత ప్రాంతాల్లో రకరకాల కారణాలతో కొనసాగుతుండడంపై ప్రతిపక్ష పార్టీల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. జిల్లాలోని పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వర్తిస్తున్న అసిస్టెంట్ రైటర్లు,ఫిర్యాదుదారులు, నిందితుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు బహిరంగ ఆరోపణలు వెల్లివెత్తుతున్నాయి. అంతేకాదు.. స్టేషన్ లలో చిన్న చితక పని కోసం వచ్చే వారి నుంచి ముక్కుపిండి వసూళ్లు చేయడమే కాకుండా,కొంతమంది ఇసుక మాఫియా ముఠాతో కలిసి సెటిల్మెంటలకు పాల్పడుతూ పోలీస్ శాఖ పరువును బజారుకీడిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి,

### అవసరాల పేరిట మళ్ళీ అక్కడే మకాం..

జిల్లాలోని చాలా మంది రైటర్లు ఒకే స్టేషన్లో ఏళ్లుగా తిష్టవేశారు. తద్వారా వారి అక్రమ సంపాదనకు అడ్డు లేకుండాపోయిందని తెలుస్తోంది. కొందరు రైటర్లు ఇతర చోట్లకు బదిలీ అయినా అవసరం పేరిట ఎస్ హెచ్ఓ ల పైరవీలతో అటాచ్ మెంట్ల ద్వారా మళ్ళీ పాత స్టేషన్కు రావడం పరిపాటిగా మారింది.కొన్ని స్టేషన్ల లో పదేళ్లకు పైగా కూడా పనిచేస్తున్న రైటర్లు ఉన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.స్టేషన్ ఎస్‌ఎచ్ఓలకు అసిస్టెంట్ రైటర్లే అంతా అయి వ్యవహరిస్తున్నారనే విషయం తెలిసిందే. స్టేషన్లకు వచ్చే పిర్యాదుదారులు,ఎన్ఓసీలు,ఏదైనా సర్టిఫికెట్లు తీసుకోవాలంటే వీరికి డబ్బు ముట్టజెప్పాల్సిందేనని తెలుస్తోంది.అలాగే,ప్రతి కేసు నమోదు విషయంలో అటు పిర్యాదుదారులు,ఇటు నింధితుల నుంచి,డబ్బులు వసూలు చేస్తున్న రైటర్లు,అధికారులకు వాటాలు ఇస్తున్నామని చెప్పడమే తప్ప,వారికిచ్చేది దేవుడెరుగు కానీ.. వీరు జేబులు నింపుకోవడం అలవాటుగా మారిపోయిందని విమర్శలు వస్తున్నాయి.దీంతోనే అసిస్టెంట్ రైటర్ల వ్యవహార శైలి తెలిసినా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తారనే ప్రచారం జరుగుతుంది.హోమ్ గార్డ్ యూనిట్ ఆఫీసర్లు అండ దండలు ఉన్నాయని సదరు అసిస్టెంట్ రైటర్ల ప్రగల్భాలు పలుకుతున్నట్లు తీవ్ర చర్చ నడుస్తుంది,జిల్లాలోని స్టేషన్ రైటర్ల వ్యవహార శైలి,వారు నాయకులతో కలిసి చేసే సెటిల్మెంట్,స్టేషన్ వ్యవహారాలను బయటికి తెలియజేయడంపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించాలని ఫిర్యాదుదారులు కోరుతున్నారు.

### కీలక విధులు...

పోలీస్ స్టేషన్లలో రైటర్లది కీలకమైన పాత్ర అని చెప్పొచ్చు. స్టేషన్లకు సంబంధించి కేసుల పంచనామాలు రాయడంతో పాటు సీడీ (కేసు డీరీ),ఎన్ఓసీలు తదితర అంశాలన్ని ఆన్లైన్ లో నమోదు చేస్తారు.అంతేకాకుండా స్టేషన్లో సిబ్బందికి డ్యూటీలు,బందోబస్తు విధులు కూడా వీరే కేటాయిస్తుంటారు.ప్రధానంగా స్టేషన్ బెయిల్ విషయంలో వీరికి మంచి లాభం ఉంటుందని,దీనికి తోడు సెటిల్ మెంట్లు,నెలనెలా వచ్చే వసూళ్లు సైతం రైటర్లే వసూలు చేసి తమ జేబు నింపుకున్నాక అధికారులకు వాటాలుగా ఇస్తారని వినికిడి.అలాగే ఇంకొందరు రైటర్లు తమకు అనువుగా ఉండే కానిస్టేబుళ్లను డబ్బా రైటర్లుగా పనిచేయిస్తూ,వారి ద్వారా వసూళ్లకు పాల్పడుతున్నారనే ప్రచారం జరుగుతుంది.

మొత్తంగా పోలీస్ శాఖకు కొంతమంది చెడ్డ పేరు తెచ్చిపెడుతున్నారనీ బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఇకనైన నాలుగో సింహాలాగా ఉంటే ఆడిపార్ట్ మెంట్ కు మంచి పేరు ప్రాఖ్యాతలు తీసుకొచ్చినవారు అవుతారని మేథావులు సూచిస్తున్నారు.

## వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లక్ష్మి దేవిపల్లి మండలం, హేమచంద్రాపురం బీట్ ,చాతకొండ సెక్షన్, కొత్తగూడెం రేంజ్ & డివిజన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోగల 110 ఎకరాలలో మొక్కలు నాటడం జరిగినది.అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పచ్చదనం కోసం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం చాల సంతోషంగా వుందిఅని, అటవీ అధికారులు పచ్చదనం పెంపొందించడంలో ఎంతో కృషి చేస్తున్నారు అన్నారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమము ఏర్పాటు చేసిన అటవీ శాఖ అధికారులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మరియు అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 15 ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

(మొదటి పేజీ తరువాయి...)

డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, విద్యా శాఖ,తదితర అంశాలపై సోమవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి, పైలెట్ ప్రాజెక్టు క్రింద వాటిని సంపూర్ణంగా అభివృద్ధి చేయాలని అన్నారు. తెలంగాణ విద్య కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.15 ప్రభుత్వ పాఠశాలలను పైలెట్ గా అభివృద్ధి చేయాలని,ఎటువంటి పొరపాట్లు రాకుండా ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, దీనికి అవసరమైన నిధులను ప్రత్యేకంగా ఎస్.డి.ఎఫ్, సిఎస్ఆర్ నిధుల ద్వారా మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రతి పాఠశాలకు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని,ఎటువంటి నిర్లక్ష్యానికి ఆస్కారం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న 12 కోట్ల సిఎస్ఆర్ నిధులతో పనులు ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు.15 ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టే అభివృద్ధి పనుల ప్రతిపాదనలు తయారు చేసి తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆమోదం తీసుకుని అవసరమైన పరిపాలన ఉత్తర్వులు జిల్లా స్థాయిలో జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా ఈ అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.మధిర పట్టణంలో జి+2 మోడల్ లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. 13 ఎకరాల స్థలం గుర్తించామని, అక్కడ 427 ఇండ్లు నిర్మించడానికి ప్రణాళికలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.గుడిసెల్లో ఉంటున్న పేదలను ఎంపిక చేసి ఇండ్లు మంజూరుకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం అర్బన్ మండలం,సత్తుపల్లి, వైరా, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కూడా పెండింగ్ ఇండ్ల మంజూరు కోసం లబ్దిదారుల ఎంపిక బఫర్ జాబితాతో కలిపి సిద్ధం చేయాలని అన్నారు.ఇందిరా మహిళా డైరీ క్రింద అవసరమైన షెడ్స్ ఉపాధి హామీ క్రింద నిర్మించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం.

(మొదటి పేజీ తరువాయి...)

నిరుపేద కుటుంబాలకు సహకారం ఉంటుందని సకాలంలో లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు.సింగరేణి మండలం గేటు రేలకాయలపల్లి, ఫైల్ తండా, తవిసబోడు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లనిర్మాణాలకు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సోమవారం ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు.గేటు రేలకాయలపల్లి మాజీ సర్పంచ్ సక్రు నాయక్ సతీమణి ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటలో భాగంగా ప్రభుత్వం ఇళ్లు లేనినిరుపేదలైన లబ్దిదారులందరికీ ఇళ్లు ఇస్తుందని,వెంటనే నిర్మాణాలు ప్రారంభించి తొందరగా పూర్తిచేసుకోవాలని తెలిపారు.నిబంధనలకు అనుగుణంగానాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు.లబ్ధిదారులందరూ సకాలంలో నిర్మాణపు పనులు చేపట్టిఇళ్లను నిర్మించుకునేందుకు తోడ్పాటు అందించాలని అధికారులకు సూచించారు.ప్రజా ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనే ధృఢ సంకల్పంతో పని చేస్తుందని,అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవోజి. సురేందర్, ఎం పిఓ ఏం.రవీంద్ర ప్రసాద్,హౌసింగ్ ఏఈ నాగేందర్, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల,జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,మాజీ ఎంపీపీ బానోత్ దేవుల నాయక్,బానోతు రామ్మూర్తి నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి టోనీ,అడ్డగోడ ఐలయ్య,హనీఫ్,ధారావత్ వినోద్ నాయక్,భీముడు నాయక్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తు
# అల్లిపురంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయింపు

- దరఖాస్తుకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రజావాణిలో అందించిన దరఖాస్తుకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత లబ్ధిదారునికి అల్లిపురంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇంటిని కేటాయించి సమస్యను పరిష్కరించారు. ఖమ్మం మండలం ముస్తఫానగర్ కు చెందిన తుపాకుల శైలజకు 2022లో వైయస్సార్ కాలనీలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు కాగా, అప్పుడు అనారోగ్య కారణాల వల్ల ఇల్లు తీసుకోలేక పోయామని, తమకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోగా వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ కు ఆదేశాలు జారీ చేసి, ఖమ్మం మండలం అల్లీపురం నందు నిర్మించబడిన ఇందిరమ్మ ఇల్లు (డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల) నందు డి 3 బ్లాక్ లో జి 1 ఇంటిని తుపాకుల శైలజకు కేటాయించారు. కలెక్టరేట్ లో, కలెక్టర్ ఇందిరమ్మ ఇంటి పట్టా ధృవపత్రంను తుపాకుల శైలజ దంపతులకు సోమవారం అందజేశారు. ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించిన రోజే ఆ సమస్య పరిష్కారమై డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించినందుకు లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కలెక్టర్, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశా రు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని, నిబంధనల మేరకు ఉన్న ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తామని కలెక్టర్ అన్నారు.

## పోర్చుగల్ లో ఉపాధి అవకాశాల కోసం దరఖాస్తు సమర్పించాలి

- జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక పోర్చుగల్ లో ఉపాధి అవకాశాల కోసం దరఖాస్తు సమర్పించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఎన్.మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ద్వారా పోర్చుగల్ లో హోటల్ మేనేజ్మెంట్, హౌజ్ కీపర్, సేల్స్ ఎక్జిక్యూటివ్, స్పా థెరపీ, ఈవెంట్ కో ఆర్డినేటర్ వంటి పోస్టులకు, విద్యార్హతలు కలిగిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు ఉన్నాయని, 21 నుంచి 40 సంవత్సరాలు గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, వీరికి 2 నుంచి 5 సంవత్సరాల అనుభవం ఉండాలని అన్నారు. పోర్చుగల్ లో డిప్లొమా, డిగ్రీ హోటల్ మేనేజ్మెంట్ అర్హతతో ఎఫ్&బీ మేనేజర్, హౌస్ కీపింగ్ సూపర్వైజర్, హౌస్ కీపర్, వేయిటర్ ఖాళీలు, ఐటిఐ, డిప్లమా ఎలక్ట్రికల్ వర్క్ తో మెయిం టనెన్స్ టెక్నీషియన్, కులినరి ఆర్ట్స్ లో డిగ్రీతో ఎగ్జిక్యూటివ్ చెఫ్, కుక్, ఇంటర్మీడియట్ సరైన అనుభవంతో కిచెన్ అసిస్టెంట్ మార్కెటింగ్ డిగ్రీతో సేల్స్ ఎగ్జిక్యూటివ్, ఈవెంట్ మేనేజ్మెంట్ డిగ్రీతో ఈవెంట్ కో ఆర్డినేటర్, మసాజ్ థెరపీ సర్టిఫికెట్ అర్హత తో స్పా థెరపిస్ట్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. అభ్యర్థులకు వేతనం 90 వేల నుంచి లక్షా 50 వేల రూపాయల వరకు నెలకు అందుతుందని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తు, రెజ్యూమ్ లను tomcom.resume@gmail.com కు మేయిల్ చేయాలని మరిన్ని వివరాలకు 9440052592,9440049937,9440051452 ఫోన్ నెంబర్ల సంప్రదించాలని ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

- మండల వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భవ వేడుకలు



**బోనకల్, జూలై 07, (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని బోనకల్, జానకిపురం, రాయన్నపేట, కలకోట, లక్ష్మీపురం, మోటమర్రి, ఆళ్లపాడు, గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలతో పాటు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ, మండల ఇంచార్జ్ తాటి కొండ వెంకటరత్నం మాదిగ, ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు తోటపల్లి చిన్న సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బలవంతపు నరసింహారావు మాదిగ, హాజరై మాట్లాడుతూ జులై 7 1994 పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పాటైన ఎమ్మార్పీఎస్ మొదట్లో ఏబిసిడి వర్గీకరణకే స్థాపించబడిన ఆ తర్వాత ఎన్నో మానవీయా ఉద్యమాలుకు పురుడు పోసి నేడు జాతికి ఏబిసిడి ఫలాలను అందించి దేశంలోనే దేశంలోనే గుర్తింపు పొందిన సంస్థగా ఎమ్మార్పీఎస్ ఏకైక సంస్థని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మరి కరణం మాదిగ, మరికంటి గంగాధర్ మాదిగ, తోటపల్లి సాల్మన్ రాజు మాదిగ, గ్రామ నాయకులు ఉన్నారు.

## ఘనంగా ఏమార్పీస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- తల్లిదండ్రులు పిల్లలను చదివించాలి-రాజశేఖర్ మాదిగ
- సామాజిక న్యాయ సాధకుడు మంద కృష్ణ మాదిగ-మాజీ సాల్మన్



**బోనకల్, జూలై 07, (ప్రజాజ్యోతి):** నేడు అన్ని రంగాలలో సంక్షేమ పథకాలు అందరికీ సక్రమంగా అందుతున్నాయంటే కేవలం మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే అని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామశాఖ అధ్యక్షుడు తోటపల్లి రాజశేఖర్ మాదిగ అన్నారు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినోత్సవంతొ పాటు 31 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాట స్ఫూర్తిని జ్ఞాపకం చేసుకుంటూ కలకోట బస్టాండ్ లో సోమవారం ఉదయం గ్రామ పెద్దలతో కలిసి ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సమన్యాయం కోసం సుదీర్ఘ కాలం శాంతియుతంగా అలుపెరగని పోరాటం చేసిన సమన్యాయ ఉద్యమ పోరాట నాయకుడు మందకృష్ణ మాదిగ అని ఆయన అన్నారు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో సామాజిక న్యాయం కోసం జరిగిన సుదీర్ఘ రిజర్వేషన్ పోరాట ఉద్యమానికి సంఘీభావం తెలిపిన వివిధ సామాజిక వర్గాల నుంచి ఏడుగురు సభ్యులను నాయకులు ఘనంగా సన్మానించారు, సీనియర్ ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకుడు తోటపల్లి సాల్మన్ (అలియాస్ మాజీ) మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆశయానికి అనుగుణంగా రిజర్వేషన్ ఫలాలను పొందాలంటే గ్రామస్థాయిలో తల్లిదండ్రులు వారి పిల్లలను కష్టపడి చదివించాలని, తద్వారా మాత్రమే విద్యా ఉద్యోగ రంగాల్లో అభివృద్ధి చెందతారని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తోటపల్లి శ్రీనివాసరావు, బరుగుల వెంకటేశ్వరరావు, యంగల సుందర రావు, తోటపల్లి కోటయ్య, యంగల కనకయ్య, తోటపల్లి దావీదు, యంగల ముక్కంటి, మోదుగు పేతురు, షేక్ అబ్బాస్, చావా రామయ్య, కొత్తగుండ్ల పురుషోత్తం, ఇటికాల నాగభూషణం, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షులు బరుగుల వెంకమ్మ, యంగల లింగయ్య, యంగల వెంకయ్య, యంగల బాలయ్య, తోటపల్లి కృష్ణ, యంగల విలియం కేరి తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సమావేశం

- సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లమల్ల వెంకటేశ్వర రావు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** బెంగళూరు నగరం గాంధీ కృషి విజ్ఞాన్ కేంద్రం సువర్ణ రైతు భవన్ లో ఆదివారం, సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా నాన్ పొలిటికల్ జాతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. కర్ణాటక రాష్ట్ర రైతు నాయకుడు కుర్బూ శాంతకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో రైతు పండించిన అన్ని పంటలకు మద్దతు ధరను ప్రకటించి మద్దతు ధరకు చట్టభద్రత కల్పించాలని ప్రధానమైన డిమాండ్ తో దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో 3 ఏళ్ల గా కొనసాగుతున్న రైతు ఉద్యమం లో భాగంగా 132 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టిన జగ్జీత్ సింగ్ దల్లెవాల తో పాటుగా హర్యానా నుండి అభిమన్యు, పంజాబ్ నుండి బల్దేవ్ సింగ్ శీర్షా, ఉత్తర్ ప్రదేశ్ నుండి హర్పాల్ సింగ్ చౌదరి, రాజస్థాన్ నుండి సందీప్ సింగ్ , తెలంగాణ నుండి నల్లమల వెంకటేశ్వర రావు, తమిళనాడు నుండి పాండ్యన్ , కర్ణాటక నుండి శాంత కుమార్, కేరళ నుండి బిజు తదితరులు పాల్గొన్నా రు. ఢిల్లీ సరిహద్దు లో జరుగుతున్న రైతాంగ పోరాటాన్ని అణిచి వేయడానికి మోడీ చేసిన అన్ని దుష్ట ప్రయత్నాల విఫలం అయిన తరువాత చివరగా చర్చల పేరుతో అనేక మార్లు రైతు ఉద్యమ నాయకులను పిలిచి అరెస్టు చేసి జైలుకు పంపి రైతులను ధర్నా కేంద్రాల నుండి బలవంతంగా బయటికి పంపిన మోదీ మోసపూరిత విధానాలను నిరసిస్తూ ఆగస్ట్ 19 వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహా కిసాన్ పంచాయత్ ను నిర్వహించాలని సమావేశం పిలుపునిచ్చింది సమావేశ అనం తరం సాయంత్రం గాంధీ భవన్ లో కర్ణాటక రైతుల భారీ బహిరంగ సదస్సు జరిగింది.

## కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవంలో కవిత డిగ్రీ కళాశాల విద్యార్థినికి గోల్డ్ మెడల్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సోమవారం జరిగిన కాకతీయ విశ్వవిద్యాల యం 23 వ స్నాతకోత్సవంలో లో కవిత డిగ్రీ కళాశాల విద్యార్థిని అనుమల సహజ బయోటెక్నాలజీ విభాగం నుండి గోల్డ్ మెడల్ సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ పారుపల్లి ఉషా కిరణ్ కుమార్ తెలియజేశారు . సదరు విద్యార్థిని గోల్డ్ మెడల్ సాధించటం పట్ల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహె చ్ రాధా కృష్ణమూర్తి, పిజి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రోజా రాణి, బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ జి పవన్ కుమార్ ఇతర అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందించారు.

## బండారు రమణ దశదిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ

- ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సోమవారం ఖమ్మం మంచికంటి భవనం నందు ఏర్పాటు చేసిన నమస్తే తెలంగాణ ఫోటోగ్రాఫర్ మహేష్ తల్లి బండారు రమణ దశదిన కార్యక్రమానికి హాజరై, చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య. ఈ కార్యక్రమంలో పగడాల నరేందర్, మహమ్మద్ రఫీ, లింగనబోయిన సతీష్ నాయకులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
- ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి ఆయన సోమవారం శంఖారావం పూరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం సమయమత్తం అవుతుందని ఎన్నికలు ఎప్పుడూ నిర్వహించిన పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు.గత ప్రభుత్వం పది ఏండ్లు అధికారంలో ఉండి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంచి పైగా లాభాల్లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేడు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు పరుగులు పెడుతున్నాయని అన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఖర్గే ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన సమావేశంలో పార్టీ బలోపేతం చేసేందుకు అనుచరించాల్సిన వ్యూహం గురించి చర్చించడం జరిగిందని అన్నారు. అందులో భాగంగానే అన్ని మండలాల్లో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సంస్థగా నిర్మాణ కోసం సమష్టి కృషి చేద్దాం అని అన్నారు.అంతే కాకుండా గ్రామస్థాయి నుండి అన్ని కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. సన్నాహక సమావేశాల్లో భాగంగా సత్తుపల్లి నుండి మొదలు పెట్టీ పాలేరు వరకూ అన్ని మండలాల్లో పర్యటించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయంవతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం రాయల నాగేశ్వర రావు , మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, టి పి సి సి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ గౌడ్ లు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా,ప్రతి గ్రామంలో సమావేశం జరిపి అత్యధిక స్థానాలు గెలుపొందుతామని అన్నారు.ప్రజలకు మేము చేసే అభివృద్ధి, సంక్షేమాల గురించి వివరించి ఎన్నికల్లో గెలుపొందుతామన్నారు.10 ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కంటే 18 నెలల కాంగ్రెస్ చేసిన అభివృద్ధి, సంక్షేమమే ఎక్కువ ఉంది అని అన్నారు.మీరు 10 ఏళ్లలో వేసిన రోడ్ల కంటే మేము 18 నెలల్లో వేసిన రోడ్లు ఎక్కువ అని 10 ఏళ్లు అధికారంలో ఉండి ఒక్కసారి కూడా రాములవారి నీ దర్శించుకొని కాంగ్రెస్,అధికారంలోకి వచ్చిన వెంటనే రాములవారి నీ దర్శించుకొని ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించిన మేమెక్కడ అని బీర్ఎస్ ను నిలదీశారు.మాకు బిఆర్ఎస్ అస్సలు పోటీనే కాదు,జిల్లాలో రాష్ట్రంలో ప్రజలు బిఆర్ఎస్ మర్చిపోయారని అన్నారు.9 రోజుల్లో 9 వేల కోట్లు ప్రజలకు రైతు భరోసా వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు. అనంతరం సత్తుపల్లిలో ఏర్పాటు చేయనున్న సన్నాహక సమావేశానికి బయలుదేరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ కు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య హారతి ఇచ్చి తిలకం దిద్ది సాగనంపారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భానోత్ సోమ్లా నాయక్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయి కుమార్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ గౌస్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,గజ్జి సూర్యనారాయణ,కొంటెముక్కల నాగేశ్వరరావు, వడ్డే నారాయణరావు, స్వర్ణ నరేంద్ర ,బోజెడ్ల సతీష్ ,ఊరుకొండ చంద్రిక,నీలవేణి,సుగుణ,సుకన్య,బలుసు లక్ష్మీ, సుగుణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కారమయ్యేలా చూడాలి

### మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి,దరఖాస్తుదారులతో మాట్లాడారు.ఏ డివిజన్ నుండి వచ్చారో, ఏ సమస్యను ఎదుర్కొంటున్నారో తెలుసుకుని సంబంధిత విభాగాలకు ఆ సమస్యలను అప్పగించారు. కమిషనర్ అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు వెంటనే పరిశీలించాలి. ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత అంశాలు తక్షణమే పరిష్కరించగలిగినవి ఇప్పుడే పరిష్కారం చూపించాలి.శానిటేషన్‌కు సంబంధించిన అర్జీలు వచ్చినపుడు అవి పరిష్కరించిన తరువాత సమస్య పరిష్కరమైన ఫోటోలు తీసి వాటిని నేరుగా నాకు పంపించాలి, అని స్పష్టంగా ఆదేశించారు.వచ్చిన ప్రతి అర్జీ సమర్థవంతంగా పరిష్కారమయ్యేలా చూడాలని, ఈ ప్రజావాణి ప్రజలకు సేవలు అందించడమే ప్రాధాన్యమని కమిషనర్ అన్నారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగేలా లేకుండా, తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలు నేరుగా గుర్తించి,అవి పరిష్కారానికి దారి తీసేలా చేయడం ద్వారా ఖమ్మం నగరపాలక సంస్థ పౌరులకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తుందని కమిషనర్ తెలిపారు.

## కారణజన్ముడు మందకృష్ణ మాదిగ

- ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటం చారిత్రాత్మకం
- ఉద్యమాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి: బీపీ నాయక్



**బోనకల్,జూలై 07,(ప్రజాజ్యోతి):**బోనకల్‌లో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ కాలనీలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు బిపి నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని,ఈ సంవత్సరాన్ని విజయ వర్గీకరణ సంవత్సరంగా అభివర్ణించారు. ఎస్సీ వర్గీకరణ సాధనకు ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాల అవిశ్రాంత కృషిని ప్రశంసించారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలోని మాదిగ దండోరా ఉద్యమం బడుగు జనాన్ని సమీకరించి, చైతన్యం నింపిన తీరు చరిత్రలో నిలిచిపోతుందని, ఆయన ఉద్యమ విధానం పాఠ్యపుస్తకాల్లో చోటు పొందాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మంద కృష్ణ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.బిపి నాయక్ ఎస్సీ సోదర సోదరీమణులు విద్య, ఉపాధి రంగాల్లో వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని, చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. చదువు ఒక్కటే సామాజిక స్థితిగతులను మార్చగలదని,తల్లిదండ్రులు పిల్లల ఉన్నత విద్యపై శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను పూర్తి స్థాయిలో అమలు చేయడానికి కసరత్తు చేస్తోందని, భారతదేశంలో వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను బిపి నాయక్ గుర్తుచేశారు.

## పర్యావరణ పరిరక్షణ లో శ్రీ హన్విక జనపనార (జ్యూట్ సెంటర్ )సంచుల స్టాల్




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** పర్యావరణ హితం కోరి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే క్రమంలో తమ వంతు ప్రయత్నముగా జనపనార సంచులు స్వయంగా వివిధ రకాలుగా పెన్సిల్ సంచుల నుండి పెద్ద బియ్యం సరఫరా కు ఉపయోగించేవి తయారు చేసి ఖమ్మం వీడియోస్ కాలనీ సేంద్రియ రైతు మార్కెట్ లో శ్రీ హన్విక జనపనార (జ్యూట్ వరల్డ్ ) సంచుల స్టాల్ ని ఏర్పాటు చేసి తమ వంతుగా ప్రజలకు వాటి గురించి వివరిస్తూ ప్లాస్టిక్ నిషేధాన్ని దాని ఆవశ్యకతను వివరిస్తున్నారు. ఈ సందర్భంగా పాకాలపాటి అరుణ మాట్లాడుతూ తమ దగ్గర అతి తక్కువ ధరలలో ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు ప్లాస్టిక్ సంచులను నివారించేందుకు లాభాపేక్ష లేకుండా తయారీ ఖర్చులతోనే అమ్మకాలు జరిపి 2020 నుండి ప్రజలకు అవగాహన కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు తమ స్టాల్ నందు జ్యూట్ తో పాటు కాటన్ నానో వన్ బ్యాగులు ప్రజలకు నచ్చిన సైజులలో కోరిన విధంగా తయారు చేసి ఇవ్వగలమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలు ముందుకు వచ్చి తమ ప్రయత్నంలో భాగమవ్వాలని కోరారు.

## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నిక



**నేలకొండపల్లి, జులై 7 ప్రజా జ్యోతి :**మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటిని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షు డు గా కొత్తకొండ వెంకటేశ్వరరావు, కార్యదర్శి గా మౌలానా, కోశాధికారి గా రామగిరి రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పలు తీర్మానాలను అమోదించారు. నూతన కమిటి కి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మారగాని వెంకట్, గౌరవ సలహాదారుడు దేవర నాగరాజు, కనకరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, తిరుపతిరావు, శ్రీకాంత్, మండల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థినీ,విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న

- కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురం జెడ్.పి.హెచ్.ఎస్ మరియు ఎం.పి.పి.ఎస్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న సుమారు 360 మంది విద్యార్థిని,విద్యార్థులకు గత పది రోజుల క్రితం ఇచ్చిన మాట ప్రకారం టై,బెల్ట్ మరియు ఐడి కార్డ్స్ తన సొంత నిధులు 35000 రూపాయలు వెచ్చించి, తయారీ చేయించి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఉండాలని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విదార్థిని, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాళ్ళు మాట్లాడుతూ పిల్లలకు ఇచ్చిన మాట ప్రకారం వారికి కావాల్సిన టై,బెల్ట్ మరియు ఐడి కార్డ్స్ అందించినందుకు విదార్థిని, విద్యార్థుల తరుపున మరియు పాఠశాల అధ్యాపక బృందం తరుపున సురేష్‌నాయక్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భూక్యా సురేష్ నాయక్ మాట్లాడుతూ నేటి పౌరులే రేపటి భావి భారత తరాల మేధావులుగా తయారవ్వాలి అని తల్లిదండ్రులకు మరియు పుట్టిన ఊరికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అలాగే పాఠశాలకు మునుముందు ఏ సమస్య ఉన్నా నా వంతు సహాయంగా తక్షణమే మీ అన్నగా ఎల్లవేళల తోడుగా ఉంటానని భరోసా కల్పించి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,మారెమ్మతల్లి గుడి డైరెక్టర్ దండి.రామారావు, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి.రవి,వెంపటి.వెంకన్న,కళ్లెం శేష్‌రెడ్డి,ఎర్ర.శేఖర్, సెరెడ్డి.శ్రీనివాస్ రెడ్డి, రమేష్, అశోక్,యాదగిరి,శివ లింగం,రామారావు, సురేందర్ మరియు పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాలు కరెంట్ మీటర్ల సమస్యలపై ధర్నా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో గలరమణగుట్టలో భూకబ్జాలు రామచంద్రయ్య నగర్ ప్రాంతంలో కరెంట్ మీటర్ల సమస్యలపై సోమవారం ధర్నా చౌక్ లో బహుజన జేఏసీ ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బాధితులు ధర్నా నిర్వహించి , జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.అంతకుముందు ధర్నా చౌక్ లో రజబలి నగర్ రమణ గుట్ట బాధితులు ఆదేపు తిరుపమ్మ ,పల్లెబోయిన లక్ష్మీకాంత , కొండపల్లి సర్వయ్య లు మాట్లాడుతూ 2004లో సర్వే నసర్వే నెంబర్ 64 లో ప్రభుత్వ భూమిని గుర్తించిన రెవెన్యూ అధికారులు ఆనాటి ఖమ్మం ఎంపీ రేణుక చౌదరి చేతుల మీదుగా తమకు పట్టాలు జారీ చేశారని తెలిపారు. పట్టాలు జారీ చేయక ముందు నుండి అక్కడ గుడిసెలు వేసుకొని జీవించే వారమని పేర్కొన్నారు. నేడు ఇది ప్రభుత్వ భూమి కాదని ప్రవేటు భూమి అని కొంత మంది దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు. ఇంటి నిర్మాణాలకు గాను తాము పిల్లర్లు వేసుకుని ,రేకుల షెడ్డులను ఏర్పాటు చేసుకొని బ్రతుకుతుండగా ప్రైవేట్ పెక్తులు ఇది తమ భూమి అని మా రేకుల షెడ్లు , ఫిల్లర్లను కూల్చివేసి తమ ప్లాట్లను ఆక్రమించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి నష్టపరిహారం చెల్లించటంతో పాటు రీస్ సర్వే నిర్వహించి, తమ ప్లాట్లను తమకు అప్పగించాలని ,ఈ విషయంలో మాపై నమోదు చేసిన కేసులను కొట్టివేయాలని డిమాండ్ చేశారు. గత 25 సంవత్సరాల కాలం నుండి రామచంద్రయ్య నగర్ , హనుమాన్ నగర్ ప్రాంతాలలో పక్కా ఇళ్లను నిర్మించుకున నివసిస్తున తమకు ప్రభుత్వం కరెంటు సౌకర్యాన్ని కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం ఇక్కడ 400 మంది పేదలు నివసిస్తుంటే కేవలం 60 మందికి మాత్రమే పట్టాలు జారీ చేసి మిగతా వాళ్ళకి ఇవ్వలేదని పేర్కొన్నారు. నివాసముంటున్న అందరికీ పట్టాలు జారీ చేయాలని,కరెంట్ మీటర్లు , ఇంటి నెంబర్లు ,తాగునీటి సౌకర్యం తో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని బాధితులు రామచంద్రయ్య నగర్ , హనుమాన్ నగర్ బాధితులు జ్యోతి,శైలజ,గోవిందమ్మ,లక్ష్మి ,సుజాత,నాగేంద్రమ్మ లు డిమాండ్ చేశారు. బహుజన జేఏసీ , ఎస్సీ ,ఎస్ టీ, బీ సీ ,మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు పగిడిపల్లి నాగేశ్వరరావు , దారా సంజీవరావు , జి. అఖిల్ , బానోతు బద్రు నాయక్, భూక్య ఉపేంద్ర బాయి లు మాట్లాడుతూ పేదల సమస్యలను జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కోర్టులో , కమిషన్లలో ఈ కేసులు పెండింగ్లో ఉండగా అక్రమ నిర్మా ణాలు చేపట్టిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి ,నివేదికను రూపొందించాలని సూచించారు. జి ల్లాలోని ముగ్గురు మంత్రులకు , రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులకు ఈ భూక బ్జాలు , ప్లాట్ల ఆక్రమణ ,కరెంట్ మీట ర్లు ,అర్హులందరికీ పట్టాల విషయం గురించి నివేదించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్ర మంలో రవీంద్ర నాయక్ ,త్రివేణి , వీరన్న నాయక్ ,హనుమంతు , బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమత్తు,ఇరువైపులా కంప తొలగించండి

- అధికారులకు సీపీఎం నాయకుల వినతి



**బోనకల్,జూలై 07,(ప్రజాజ్యోతి):** ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపను తొలగించుట,రహదారి మరమ్మత్తులకై సిపిఎం మండల కార్యదర్శి కిల్లారి సురేష్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు సోమవారం జరిగిన ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు.మండలంలోని చొప్పకట్లపాలెం నుండి ముష్టికుంట గ్రామానికి సుమారు 15 సంవత్సరాల క్రితం నిర్మించిన రహదారి కాలక్రమమున ధ్వంసమైనదని,అట్టి ధ్వంసమైన రహదారికి మరమ్మత్తులు చేయించటం, రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన కంపను తొలగించాలని,బోనకల్ నుండి ఎన్టీఆర్ జిల్లా పెంట్యాల వారిగూడెం వరకు ఉన్న రహదారి పక్కన కంప ఏపుగా పెరగటం వలన వాహనదారులు ప్రమాదాల గురవుతున్నారని,వెంటనే రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపని తొలగించాలని వినతిపత్రంలో కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పాలేరు రోల్ మోడల్ గా నిలుస్తుంది

- జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**నేలకొండపల్లి, జులై 7 ప్రజా జ్యోతి :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో రాష్ట్రంలోనే పాలేరు నియోజకవర్గం రోల్ మోడల్ గా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్నాయక్ పేర్కొన్నారు. మండలం లోని కోనాయిగూడెం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సోమవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో పాలేరు డివిజన్ లో నిర్మాణాలు శర వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కు లబ్ధిదారులు రుణపడి ఉంటారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత పేదల కు సొంత ఇళ్లు కల నెరవేరుతుందని అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఒక్క ఇళ్లు కూడ నిర్మించలేదని అన్నారు. పార్టీలకు అతీతంగా లబ్దిదారులను ఎంపిక చేసి ఇళ్ల ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఏ ఎన్నికలు వచ్చినా ప్రజలు కాంగ్రెస్ ను ఆశ్వీరదించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పెంటమళ్ల పుల్లమ్మ, పాపయ్య, మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పావతి. మాజీ ఉపసర్పంచ్ వడ్లమూడి నర్సయ్య, కొమ్మినేని విజయ్ బాబు, వడ్లమూడి ప్రసాద్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్నెస్ సెంటర్ పరిశీలన జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి బి కళావతి బాయి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి. కళావతి బాయి జిల్లా ప్రధాన ఆసుపత్రి ప్రాంగణం లోని వెల్నెస్ సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, జర్నలిస్టుల హెల్త్ స్కీం ద్వారా అందిస్తున్న సేవల్ని,మందుల స్టోర్ ను, డాక్టర్లు, ఫార్మసి ఆఫీ సర్లు, ఇతర సిబ్బంది పనితీరు పరిశీలించి తగు సూచనలు చేశారు. సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించారు. ఓపి రిజిస్టర్,మెడిసిన్ డిస్ట్రిబ్యూషన్ రిజిస్టర్, ఆన్లైన్, ఆఫ్ లైన్ కూడా పరిశీలించారు. వెల్నెస్ సెంటర్ కు విచ్చేసిన రిటైర్డ్ ఉద్యోగులతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి మాట్లాడి సిబ్బంది పనితీరు, డాక్టర్ల సేవలు,ఇస్తున్న మందుల గురించి తెలుసుకున్నారు.

## జర్నలిస్టుల ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందా కృష్ణమాదిగ జన్మదిన వేడుకలు



**తల్లాడ, జులై 7 ( ప్రజా జ్యోతి ):** పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణమాదిగ జన్మదిన వేడుకలను సోమవారం తల్లాడలో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాడ జర్నలిస్టు షేక్. మేహారాజ్ (రోబో)తో పాటు పలువురు జర్నలిస్టులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మేహారాజ్ మాట్లాడుతూ ఖమ్మంజిల్లా వైరా మండలం రెబ్బవరం గ్రామంలో ఓ ముస్లిం పేద పాపకు గుండె జబ్బు చేస్తే ఆ విషయాన్ని మందకృష్ణ మాదిగ ఆనాడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని గుర్తు చేశారు. ఆయన కృషితోనే ఆనాడు ఆ పాపకు మెరుగైన వైద్యం అందించారని, దాని ద్వారా ఉద్యమం చేస్తేనే ఆరోగ్యశ్రీ పథకం పెట్టడానికి రూపుదిద్దుకొందని తెలిపారు. కృష్ణ మాదిగ తమ తన సామాజిక వర్గంతో పాటు సమాజంలో జరిగే అన్ని విషయాలపై పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వికలాంగుల ఉద్యమం, పెన్షన్ల పెంపు, రేషన్ బియ్యం పెంపుకు నిరంతరం పోరాటాలు చేశారన్నారు. వాటన్నిటిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ జర్నలిస్టులు గొడ్ల బాబురావు, గొడ్ల శ్రీనివాస్, నారపోగు ప్రసాద్, మేడి ఇశ్రా యేలు, గొడ్ల నరసింహారావు, గొల్లమందల ప్రేమ్, అద్దంకి ప్రసాద్ పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి చేయూత



**కారేపల్లి,జులై 07,ప్రజా జ్యోతి :** తమతో పాటు చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఆదుకోవాలని సంకల్పంతో ఆ కుటుంబానికి పదవ తరగతి విద్యార్థులు ఆర్థిక సాయం అందించారు. సింగరేణి మండల పరిధిలోని గుంపెల్ల గూడెం గ్రామానికి చెందిన బాధావత్ వీరన్న (36) గత నెల 6వ తారీఖున అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న స్నేహితులు,తమతో పాటు మాదారం కె.వి విద్యానికేతన్ లో పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితులందరూ కలిసి రూ.1 లక్ష 3 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఆ పైకాన్ని స్నేహితుడి భార్య కవిత పేరు మీద మాదారం ఎస్బిఐ నందు గ్రామ పెద్దల సమక్షంలో ఫిక్స్డ్ డిపాజిట్ చేయించారు.ఎన్నారై స్టూడెంట్స్ వడ్డే ఉపేం దర్, ఉన్నం ఉపేందర్,ఉదయ్ కుమార్, నాగండ్ల లక్ష్మణ్,స్పందన, రజిని, పావని, రమేష్ నరేష్, సత్యనారాయణ,సురేష్,లచ్చు,వీరు, బాలు, నాగే ష్, చక్రం వీరన్న,గోవిందు,ఉమారావు,కోటేష్, డా.రవి, కిషోర్, రఘు, బోడ రమేష్, రాంబాబు,రాజేష్,పోలీస్ రమేష్ తదితరులు సహాయం అందజేశారు.

## ప్రభుత్వ పాఠశాల పిల్లలకు నోట్ పుస్తకాల వితరణ



**నేలకొండపల్లి, జులై 7 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి లో ప్రజలు భాగస్వామ్యం కావాల ని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు పిలుపునిచ్చారు. మండలం లోని అమ్మగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఖమ్మం పట్టణం కు చెందిన శ్రీకాంత్ రూ.20 వేల విలువైన నోటు పుస్తకాలను వితరణగా అందించారు. సోమవారం జరిగిన ' కార్యక్ర మంలో యంఈఓ మాట్లాడారు... ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసేం దుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్థానికులు తప్పకుండా సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులకు ' నోట్ పుస్తకాలు అందించిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు లు టి. వెంగళరావు, మాజీ సర్పంచ్ గండు సతీష్, ఉపాధ్యాయులు జ్యోతిర్మ యి, పంచాయతీ కార్యదర్శి హరీష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.